# పద్మక్క పెళ్ళి అను రాజా చెప్పిన కథ

కె. సదాశివరావు

## "రాజా...!"
## "రా...జా...!" "రా...జా.. వొరేయ్ దొంగ వెధవా!"

మూడుసార్లు గట్టిగా అరిచింది నానమ్మ. ఆవిడ గొంతుక బ్యాండు మేళాలలో వాయిస్తారే రండోలు? అలా వుంటుంది. నేను బల్లకింద పడుకుని చిన్న కునుకు తీస్తున్నాను. పొద్దున లేచిన దగ్గర్నుంచీ శ్రమపడి అలసిపోయానుకదా? ఇలా కన్ను మూశానో లేదో ఇదీవరస.

మొదట బోణీ దొరికింది పాలవాడు. నా మొరు గుడు వినగానే పాల ప్యాకెట్లు గేటు దగ్గరే పడేసి బండి తోసుకుంటూ పరుగో పరుగు.
ఎదురింటి అమ్మగారు
తెగ నవ్వింది
"రౌడీ వెధవా" అంటూ.




ఆ తర్వాత వచ్చాడు పేపర్‌వాడు. వీడు నన్ను మించిన దొంగ రాస్కెల్. మెట్ల కింద నేను దాక్కుని వీడి కోసం ఎదురు చూస్తున్నానా? వాడేమో నా ఎత్తుకి పైఎత్తువేసి రోడ్డు మధ్యనుండే సైకిల్ దిగకుండానే పేపర్లు కట్టకట్టి పెరట్లోకి గిరాటేసి ఝామ్మని ఈలవేసుకుంటూ పోతాడు. వీణ్ణెలాగైనా ఓ పట్టు పట్టాలి. పిక్క వూడేలా కొరికితే గాని నా సరదా తీరదు.

వాడేమో పేపర్లు అలా విసరేసి వెళ్ళిపోతే ఆ తప్పంతా నాదేనన్నట్లుగా తాతగారు నన్ను తిడతారు.

"ఈ రాస్కెల్ మూలంగానే ఇంటికి మనిషెవరూ రావడం లేదు. పేపర్లు పెరడంతా వెతుక్కోవటంతో నా నడుం ముక్కలవుతోంది" అంటూ సణుగుడు. కాని ఆయనలో ఓ మంచి గుణం వుంది. చుట్ట వెలిగిస్తే మరి మాట్లాడడు.

ఈయన పెళ్ళాంగారే నానమ్మ.. ముసలమ్మ.. పెద్దమ్మ.. ఆవిడే అరుస్తున్నదిప్పుడు. ఇప్పుడే ఏమిటి ఆవిడ ఎప్పుడూ అరుస్తూనే వుంటుంది. ఆవిడ అరుపులతో తిట్లతో గొణుగుడుతో నా ప్రాణం



తీసేస్తుంది. ప్రొద్దున లేచిందగ్గర్నుంచి రాత్రి పడుకునే దాకా ఏదో ఒకపని చేస్తూనే వుంటుంది. మమ్మీని ఒకటే సతాయిస్తుందీముసల్ది.

తన వుట్టింటి వాళ్ళెంత గొప్పవాళ్ళో.. తనెంత మంచిదో... పనిమంతురాలో... తనకెన్ని పచ్చళ్ళు చేయడం వచ్చునో తనుచేసిన వడియాలూ...అప్పడాలూ ఎంత రుచిగా కరకరలాడతాయో.. (ఈ పచ్చళ్ళూ... వడియాలూ... అప్పడాలూ మనకి ఎవ్వరూ పెట్టరు కాబట్టి వాటి రుచుల సంగతి నాకు తెలియదు) తన శుభ్రత.. తన తెలివి వాగి వాగి చంపుతుంది. మమ్మీ మాత్రం అత్త గారి మాటల్ని ఓపికతో, చిరునవ్వుతో వింటుంది.

"ఒసేవ్ లక్ష్మీ నీకేం తెలియదే" అంటే మమ్మీ "అవునత్తయ్యా" అని నవ్వుతుంది. పాపం లోపల్లోపల బాధపడుతుందో ఏమో.. మమ్మీ బాధపడితే నేను చూడలేను. ముసలమ్మని పిక్క పీకి పెడదామా అన్నంత కోపం వస్తుంది కానీ ఏం చేయటం?

"రాజా! దొంగ వెధవా వచ్చి పాలు తాగు"

ఆ పిలిచేదేదో కాస్త ప్రేమగా పిలవొచ్చుగా. హు! మెల్లిగా లేచి నా గిన్నె వుండే చోటికి వెళ్ళాను. బద్ధకంగా వుంది.

"ఎంతసేపు ఆరవాలిరా నీ కోసం. సోమరిపోతు వెధవా?"

అందుకే నాకు కోపం వస్తుంది. పొద్దుటి నుంచీ చేసిన డ్యూటీ చాలనట్లు ఈ సాధింపులొకటి.



ముసలిదాని మాటలింతేలే అని పాలు తాగాను.

గిన్నెని కాస్త శుభ్రంగా కడిగితే మా పనిమనిషికేం పోయింది? అది చస్తే పని చేయదు. ఇంటి పని అలా అలా పైపైన చేసినట్లు నటిస్తూ ఎంత సేపూ తన కొప్పూ... దాని చీరా.. దాని రవిక... కొప్పులో పూలూ చూసుకుంటుంది. పని మాత్రం మా నాజూకుగా చేస్తుంది. ఎప్పుడూ లేటెస్ట్ సినిమా పాటలు పాడుతుంది.

దానితో ఎవరో అన్నారట – అచ్చు విజయశాంతిలా వున్నావని. అంతే!

మాటమాటకీ అద్దంలో చూసుకుంటూ విజయశాంతి పోజులు ఇస్తుంది. దీనికి చిరంజీవి అంటే భలే ఇష్టం. దాని వాలకం చూస్తే ఇంట్లో పనిమానేసి ఏ మెడ్రాసో పోయి సినీమాల్లో చేరి పోతుందేమోనని ముసలమ్మకి అనుమానం. అది పోతే పోనీ నా గిన్నె మాత్రం సరిగ్గా కడగదు. పైగా పక్కింటి గయ్యాళి అమ్మగారితో తన గోడు వెళ్ళబోసుకుంటుంది.

"అమ్మగోరూ! ఈ కుక్క నన్ను కరిసి సంపేత్తాదో ఏటో అని నాకు బయ్యంగున్నాది. సచ్చిపోతన్నాననుకోండి"

నేనా? కరిచి చంపటమా?

హు! గిన్నె బాగా కడిగితే అదీ నేనూ దోస్తు అయిపోవచ్చు. మరి గిన్నె మురికిగా వుంచాలి. దానితో దోస్తీ చెయ్యాలంటే ఎట్లా?

నేను పని మనుషుల్ని అసలు కరవను. వాళ్ళు రాకపోతే ఆ పనంతా పాపం మమ్మీ వొక్కతే చేసుకోవాలిగా మరి? అందుకని.

నేను పాలు తాగుతున్నానా ఎవరో నా తోక లాగుతున్నారు. నొప్పెట్టింది. ఇంకెవరు? మా బాబిగాడే! వీడికి నడకా రాదు... మాటలూ రావు.. పాకటం మాత్రం వచ్చు. చరచరా కొండ చిలవలా పాకి వచ్చి నా తోకా చెవులూ లాగటం వీడికి సరదా.

సరే మధ్యాహ్నం భోంచేశాక నేను ఓ మూలన నిద్రపోతుంటానా వీడు పాములా పాకొచ్చి తిన్నగా నా పొట్ట మీద వాడి ఫుట్‌బాల్ అంతవున్న తలకాయ పెట్టేసి నిద్రపోతాడు. నాకేమో పొట్ట నెప్పెడుతుంది. అది లాగేస్తే వాడి తల గచ్చు మీద పడి వాడికి దెబ్బ తగులుతుందేమోనని నాకు చచ్చే భయం.

మాటలు రావుగానీ వీడు ఏడవటంలో ఛాంపియన్. నోరు విప్పాడు అంటే ఇంట్లో వున్న మనుషులందరూ లేచి వాడి మంచం దగ్గరికి పోవల్సిందే. చూట్టానికి అంత చిన్న పిల్లాడిలా కనిపిస్తాడుకానీ వీడి గొంతు మాత్రం పెద్దది. దాకలా నోరూ వీడు... అయినా బొద్దుగా ముద్దుగా వుంటాడు.

వీడికన్నా పెద్దపిల్ల వుంది. దాని పేరు శారద. దానికీ నాకూ అసలు పడదు. నేనేం చేసినా తప్పే దాని దృష్టిలో. పైగా నా మీద పితూరీలు చెబుతుంది మమ్మీతో.

"అమ్మా! అమ్మోయ్! రాజాగాడు నా చెప్పులు లాక్కుపోతున్నాడేవ్!"

"అమ్మా! నా పలక తొక్కాడే"


"మమ్మీ..డాడీ.. నానమ్మా! రాజాగాడు నా ఎక్కాల పుస్తకం కొరుక్కు తింటున్నాడేవ్.." అంటూ రాక్షసిలా అరిచి గోల పెడుతుంది. దాని బోడి పలకా, పుస్తకాలూ లేకపోతే నాకు ఆడుకోవటానికి ఏమీ లేనట్లు! మళ్ళీ దానికి నేనంటే ఇష్టం లేదని కాదు. అప్పుడప్పుడూ అది స్కూలుకి వెళుతున్నప్పుడు నేను తోడుగా వెళ్తానా.. అప్పుడు దాన్నెవరేనా ఏడిపిస్తే నేను వూరుకోనుగా. అప్పుడు శారద నన్ను ముద్దు పెట్టుకుని

"మా రాజా బంగారం" అంటుంది.

ఈ ఇంటి సంగతులు కాసిని చెప్పాక అసలు కథలోకి వద్దాం.

ఈ ఇంట్లో పొద్దున్నే కాస్త హడావిడిగా వుంటుంది. తాతగారూ వాళ్ళ ఫ్రెండ్సు... ముసలాళ్ళంతా కర్రలుచ్చుకుని వాకింగ్‌కి వెళ్ళిపోతారు. పాలవాడూ, పేపర్‌వాడూ పోయిన తరువాత మనకి డ్యూటీ ఏమీ వుండదు. పాలు తాగేస్తాను. శారద స్కూలుకి పోతుంది. డాడీ ఆఫీస్‌కి వెళ్ళిపోతాడు. డాడీ చెల్లెలు పద్మక్క కాలేజీకి పోతుంది. మమ్మీ వంటా గింటా అయిపోయాక ఏవేనా కుట్లుకుడుతూ కూచుంటుంది.

నానమ్మా వాళ్ళ ఫ్రెండ్సు ముసలమ్మలు మధ్యాహ్నమంతా పచ్చళ్ళు పడుతూనో, వడియాలు పెడు



# ఊరు వృద్ధాప్యం

ఒకప్పటి నిండుదనం పెళ్ళులుపెళ్ళులుగా రాలి శిథిలమైన ఇల్లు
విరిగిన తలుపు–చెదిరిన గూన–దర్వాజాకు ఎండిన ఆకు
ఇంట్లో లోతునులకమంచంలో డెబ్బయేళ్ళ అతను చూపు జారిన
చూపుతో ఒక్క ఆఖరి పిలుపు కోసమేనన్నట్లు–

చేతులు–సాగు చేసీ చేసీ కాయలు కాసీ కాసీ
ఇప్పుడు గరుకై పొడిపొడిగా మెట్టభూతలంలా–
కాళ్ళు–పొలాల్లో కదిలికదిలీ బురదలో తడిసి తడిసీ
ఇప్పుడు అలసి మంచాన్ని మాత్రమే చుట్టే అరిగిన చక్రాలై–
నాగలిపట్టనివాడు దున్ననివాడు విత్తేయనివాడు
పుట్ల ధాన్యాన్ని గుమ్మిలో పోసుకుంటాడు
మాయలూ మర్మాలు వాణిజ్యాలు పట్నపు మట్టిబతుకుల్లో
వాలిన వాసంలా కూలే మొగురంలా ఇలా మిగలాల్సిందేనా

ఈ అత్తెసరు యవసాయం ఏం కూడు పెడుతుందని
రిక్షాబతుక్కి పట్నం పోయిండు కదా పెద్దోడు
పొలాన్నీ పుస్తెనూ తాకట్టుపెట్టి అవేవో కాయితాలు
షేర్లో ఏంటో–ఆ మాటలు మాత్రం తెలిసి చస్తేనా–
ఆ యవారంలో పోయిండు కదా చిన్నోడు–
రెక్కల కష్టం చేసీ చేసీ ఈ మునుగుడూ తేలుడూ ఇంతేనని
గుణిగి గుణిగీ ముసల్ది కన్ను మూసె కదా–
ఇపుడీ ఒంటరి నరకం!

ఊరైనా బాగుందా?
"ఇంక ఇత్తనం కూడా మన సొత్తు కాదట
వాళ్ళేం చెబితే అదే మన గతి!" ఏం కాలమొచ్చింది!
"వాళ్ళొచ్చిన్రా? వీళ్ళొచ్చిన్రా? బోల్ రే" జబర్దస్తీ సోదా తప్ప
'పాణం బాగుందా తాతా?' అనేటోళ్ళేరీ?
తొక్కిడి తొక్కిడి కళ్ళం కళ్ళం చిందరవందర!

ఊరు బానిస–ఓట్లసంచి–కాకేముంది?
కూడు పెట్టే ఊళ్ళెందుకు దివాలెత్తుతున్నట్లు!
మట్టిమోటుబతుకు దండాలుపెట్టే బతుకెందుకైపోట్లు!
ఊళ్ళో మనుషులకు ఊరు దరీదోవా చూపలేంక్నై
అంతా ఆ దిక్కుకూ ఈ దిక్కుకూ పట్నాలకు పట్నాలకు!
ఊరిట్లాగే పోతుందా పొలాలెవడు దున్నుతాడు
కోతెవడు కోస్తాడు తిండెవడు పెడతాడు
ముసలి బతుక్కి తలాతోకా అందడం లేదు
అంతా చిక్కు చిక్కు! దుఃఖం దుఃఖం!
అయినా మట్టిని పట్టించుకోని దేశం దేశమేనా
ఎవరు వింటున్నారతన్ని–అతడే తప్ప!

ఊరు
ఇవాళ శిథిలమైన ఇల్లు–కుక్కి నులక మంచం
ఎండినం దర్వాజా ఆకు–కాయలు కాసిన పొడిచేతులు
అనుభవ సంపత్తి రాల్చే నిస్సహాయదుఃఖం
ఊళ్ళో వృద్ధాప్యం–ఊరు వృద్ధాప్యం

– దర్భశయనం శ్రీనివాసాచార్య

తూనో ఆపకుండా కబుర్లు చెప్పకుంటూ కాలక్షేపం చేస్తారు. ఇక బాబిగాడు పడుకుని వాడి భాషలో ఏమిటేమిటో మాట్లాడుకుంటూ ఆడుకుంటాడు. తాతగారేమో పేపర్ చదివిందే మళ్ళా చదివి అలా నిద్రపోతారు. నేను కాస్త రెస్టు తీసుకుందా మని మెట్ల కింద వున్న పెట్టెలో అలా కాస్త కన్ను మూస్తానా అప్పుడొచ్చేస్తాడు పోస్ట్‌మేన్

'పోస్ట్' అంటూ

అంతే చెంగున ఎగిరి నానా తిట్లూ తిడుతూ వాడి వెంట పడతాను. నిద్దర్లేపినందుకు కోపం రాదా మరి? వాడు బేర్‌మని ఉత్తరాలూ, వుస్త కాలూ విసిరేసి పరిగెట్టుకు పోయి గేటు బయటకు పోయి మూసేస్తాడు. గేటు బయట వాడూ లోపల నేమా బాగా తిట్టుకుంటాము. పిరికిపందలా వాడు సైకిల్ మీద పారిపోతాడు.

ఈ ఇంట్లో కాలక్షేపం బాగానే వుంది. మమ్మీ, డాడీ చాలా మంచివాళ్ళు. నేనంటే ఎంతో ముద్దు. బాబిగాడు ఈ ఇంటికి రాకముందు ఇంకా ముద్దు చేసేవారు. ఇప్పుడు అందరూ వాడిని ముద్దులా డటంతోనే సరిపోతుంది. పైగా నన్ను తిట్టడం కూడా. ముఖ్యంగా ముసలమ్మ!

ఈ ఇల్లు నాకు బాగా నచ్చటానికి కారణం వీళ్ళు నాన్ వెజిటేరియన్స్ అవటం. అదేదో కుల మట. ఏదైతే నాకేంగాని చికెన్, మటన్, చేపలూ, గుడ్లూ బాగా తింటారు. మనకీ పెడతారు.

కుక్కల్లో కులాలుండవు. జాతులుంటాయి. వాటిలో పామరేనియన్స్, ఆల్సేషియన్స్, హౌండ్ డాగ్స్, డాల్మేషియన్స్, డాషండ్స్... ఇంకా ఎన్నో. నేను పమరేనియన్ని, నా పేరు రాజా. అది డాడీ పెట్టాడట రాజాలా వున్నానని.

శర్మగారని డాడీ ఫ్రెండొకాయనున్నాడు. కథలూ అవీ రాస్తూంటాడట. ఆయన వాళ్ళ కుక్కకి వాళ్ళ గోత్రం ఇచ్చాడట. అంటే ఏమిటో నాకు తెలియదు.

నాతోపాటు కెన్నెల్ నుంచి వెళ్ళిన రాము వున్న ఇంట్లో శుద్ధ వెజిటేరియన్‌లట. పైగా మడీ గిడీ... నోరు చచ్చి పోయిందని ఒకటే ఏడ్చింది. పాలూ... అన్నం... పాలూ... అంతేనట.

ఆ మధ్యన సూపర్ బజారుకి మమ్మీ, పద్మక్కా, నేనూ షాపింగ్‌కి వెళితే నన్ను బయట వుంచారు. అక్కడ కనబడింది రామూ. ఒకటే గోల. వాళ్ళ డాడీ బయట హోటళ్ళలో ఫ్రెండ్స్‌తో మస్తుగా చికెన్, చేపలు తిని వస్తాడట. అప్పుడు వాళ్ళ మమ్మీ పోట్లాట వేసుకుంటుందట. వాళ్ళ ఇంట్లో ఎప్పుడూ పప్పూ, కూరలూ, పచ్చళ్ళూ, చారూ, అన్నం అంతేనంట. మంచి ఎముక కొరికి, మాంసం ముక్కతిని ఎరగదట రామూ. పాపం!

మా ఇంట్లో ఒక్క శనివారం రాత్రి మాత్రం మమ్మీ ఏమీ తినదు. మనకి మామూలే... పాలూ... అన్నం... నానమ్మ మస్తుగా అరటి పళ్ళూ... దోసెలూ... తిని లీటరు పాలు తాగి బ్రేవ్‌మని త్రేన్చి...

"టిఫెన్ తిన్నానమ్మా... శనివారం కదా" అని ఆపసోపాలు పడుతుంది.

తాతగారు మాత్రం ఏం పెడితే అది తినేసి చుట్ట కాల్చుకుంటూ పేపర్ చదువుకుంటారు. అప్పుడప్పుడూ ఆయన ఫ్రెండ్స్ వచ్చి హస్కు కొడ తారు.

ఆయనెవరో మహాత్మా గాంధీ అట. మా ఇంట్లో గోడమీద పెద్ద బొమ్మ వుంది ఆయనది. నవ్వుతూ వుంటే అచ్చు బాబిగాడిలా వుంటాడాయన బోసినో



టితో. అసలు బాబిగాడంత చిన్నవాళ్ళంతా నవ్వితే గాంధీ తాతలాగే వుంటారట. ఈ గాంధీ తాతంటే మా తాతగారికీ ఆయన ఫ్రెండ్స్‌కీ ఇష్టమన్నమాట. ఆయన గురించి వొకటే కబుర్లు. మధ్య మధ్య అంటుంటారు తాతగారు

"ఆ రోజులే వేరు. నువ్వేమైనా చెప్పు"

ఆయన రేడియోలో వాగుడు వింటారు. వాటిని వార్తలు అంటారట. అప్పుడప్పుడు టివీలో వచ్చే పాత సినీమాలు చూస్తారు తాతగారు. నేనూ చూశాను... మాయాబజార్... దొంగరాముడు... మిస్సమ్మ... ముత్యాలముగ్గు ... తోడికోడళ్ళు... దీంట్లో ఆ కుక్క ఎంత బాగా నటించిందో. నాకూ సినీమాల్లో వేషాలు వెయ్యాలనిపిస్తుంది. కాని మమ్మీనీ, డాడీనీ, ఈ ఇంటినీ వదిలి మెడ్రాసెళ్ళాలిగా... అమ్మో... నే వెళ్ళను. పాత సినీమాలంటే మా ఇంట్లో అందరికీ ఇష్టం. శారదకి చిరంజీవి, నాగార్జున సినీమాలంటే పిచ్చి. శ్రీదేవి అంటే పడి చస్తుంది.

శ్రీదేవి అంటే నాకూ ఇష్టమే

ఏం మీకు ఇష్టం లేదా?

ఇష్టం లేదంటే వాళ్ళని పిక్క పీకేస్తానంతే!

నాకు మొన్నే తెలిసింది ఒక రహస్యం. ఈ ఇంట్లో వున్న మనుషులంతా ఫ్రీగా వచ్చిన వాళ్ళేనట. డబ్బు పెట్టి కొన్నది నన్నేనట.

నా ఖరీదెంతో తెలుసా?

చెప్పకోండి! చెప్పలేరు నాకు తెలుసు

వెయ్యి రూపాయిలు!

వెయ్యి రూపాయిలంటే చాలా డబ్బంట.

శారద చిన్నపిల్లగా వున్నప్పుడు దానికి తోడుగా వుంటానని కొన్నారట. మమ్మీ, డాడీ ఇద్దరూ కలసి వెళ్ళి సికింద్రాబాదులో వున్న ఓ కెన్నెల్ వోనర్‌కి వెయ్యి రూపాయిలు ఇచ్చి నన్ను వొళ్ళో పెట్టుకుని ఇంటికి తెచ్చారట.

ఆ కెన్నెల్‌లోనే రామూ, ఫిరోజా లిల్లీ ఇంకా ఇతర పామరేనియన్స్ వుండేవాళ్ళం. మాకందరికీ అప్పుడు రెండు మూడు వారాల వయసన్నమాట. అసలేం తెలీదు అంతకు ముందు మేం అందరం ఎక్కడుండేవాళ్ళమో.

రామూ బ్రామిన్స్ ఇంట్లో వుందా. ఫిరోజ్ ఓ పార్శీ వాళ్ళింట్లో వుంది. దాని పని బాగా వుంది. ప్రతి నెలా ఫోటోలూ అవీ తీస్తారట. మంచి మంచి బిస్కట్లు అవీ పెట్టి ఎట్లా ప్రవర్తించాలో నేర్పి పోటీలకి తీసుకుపోతారట. వాడికి ఓ రెండు కప్పలూ, రిబ్బన్స్, మెడల్స్ వచ్చాయట. అయినా వాడికి పొగరెక్కలేదు. ఇంకా చాలా మంచివాడు. వాళ్ళింట్లో వాడి ఫోటోలు గోడలకి తగిలించి వుంటాయట.

నాకూ ఫోటోలున్నాయనుకోండి. బాగా చిన్నప్పుడు నేను నేలమీద పడుకుని వున్నాను. పక్కనే శారద మూడేళ్ళప్పుడు గౌనుతో కూచుని వుంది దాని దయ్యంలాంటి పెద్దకళ్ళతో కెమెరా వంక చూస్తూ. నేనేమో నిద్రపోతున్నాను. తర్వాత శారద పుట్టిన రోజున తీసిన గ్రూప్ ఫోటోలో నేను మమ్మీ డాడీ కాళ్ళ దగ్గర కూచుని ఫోటోలో పడ్డాను. నా పోజు బాగుందని డాడీ మెచ్చుకున్నాడు.

మామ్మగారు నన్ను .ఆడిపోసుకుంటుంది ఎప్పుడూ.

"ఈ వెధవ కుక్కని వెయ్యి రూపాయలు పోసి కొని తెచ్చిన దగ్గర్నుండీ నాకు మనశ్శాంతి లేద నుకోండి సీతమ్మక్కా. ఎప్పుడు ఎవర్ని కరిచి ఇంటి మీదికి తెస్తుందో, ఏ వంటలో మూతి పెట్టి కంగాళీ చేస్తుందో అని మనేదతో చచ్చిపోతున్నాననుకోండి. మా కోడలూ, కొడుకూ దాన్ని వాళ్ళ పిల్లలకన్నా బాగా చూసుకుంటారు. అందుకే దానికి కొవ్వెక్కి పోయింది. ఎవరి మాటా వినదు. దాన్నేమైనా అంటే అది మొరుగుతుంది. నా కొడుకూ కోడలూ వాళ్ళనే అన్నట్లు బాధపడతారు. అయినా అడ్డాలనాడు బిడ్డలుగానీ గడ్డాలనాడు మన మాట వింటారా చెప్పండి? ఈ కుక్కల మేళం మా ఇంటా వంటా లేదనుకోండి" అంటూ ఏమిటేమిటో వాగుతుంది.

ఫ్రీగా వచ్చిన మనుషుల మాటల్ని మనం పట్టించుకోగూడదు. ముసలివాళ్ళు అట్లాగే మాట్లాడతారట.

ఎంతసేపూ నా పాలకెంత ఖర్చయిందీ, నా కోసం మమ్మీ కొనే సబ్బు బిళ్ళలకి ఎంతయిందీ అన్నీ ముసలమ్మ లెక్కలేస్తుంది.

ఆమె అంటే నాకు భలే కోపం. నాకు బట్టలూ, చెప్పలూ, బూట్లూ, పుస్తకాలూ... అవీ ఏమన్నా కావాలా మీరే చెప్పండి. ఇన్నాళ్ళనుంచీ ఒకటే పటకాతో మొండిమొలతో వున్నానా లేదా? మీరే చెప్పండి. హ.

ఈ ఇంట్లో వాళ్ళందర్నీ రాత్రీ పగలూ కాపలా కాస్తుంటానా లేదా? మీరే చెప్పండి.

శనివారం రాత్రిళ్ళు అప్పడప్పుడూ డాడీ క్లబ్‌కి వెళ్ళి అక్కడ పేకాడి మందుకొట్టి ఇంటికొస్తారు. మందు అంటే అదోరకం. వాసనగా వుంటుంది. సిగరెట్ వాసనా అదీ కలిస్తే చండాలం కంపు. అప్పుడు డాడీ నన్ను ఎత్తుకుని ముద్దెట్టుకుంటే నాకూ కంపు కొడుతుంది.

మమ్మీ అప్పుడు పోట్లాడుతుంది. మాట్లాడదు కూడా. అంత కోపం అన్నమాట.

నేను మాత్రం డాడీ కోసం ఎదురు చూస్తుంటాను. ఎంత రాత్రయినా సరే. అందుకే డాడీకి నేనంటే అంత ప్రేమ. ఎత్తుకుని గుండెలకి హత్తుకుని గాలిలోకి ఎగరేసి పట్టుకుని ముద్దు పెట్టుకుని కిందకి దింపుతారు కదా!

"ఏరా రాజా? నా కోసం ఎదురు చూస్తున్నావా పిచ్చి వెధవా?" అంటారు. నేను తోకాడిస్తాను. భోంచేసి పడుకున్నాక నేను నా పెట్టెలో పడుకుని నిద్రపోతాను.

నిద్రంటే ఏం నిద్రలే. పగలంతా పడుకునే వుంటాను కదా సరిగా నిద్ర పట్టదు.

పైగా వరండాలో పడుకున్న తాతగారు బాగా గురక పెడతారు. ఆయన గురక రైలింజన్‌లాగా భయంకరంగా వుంటుంది. ఇది భరించలేక మామ్మగారు దూరంగా వెనక గదిలో పడుకుంటుంది.

ఇక మనమే కాపలా ఈ ఇంటికి.

ఈ గొడవతో అసలు కథ మరిచేపోయాను.

పద్మక్క పెళ్ళట.

పద్మక్క అంటే డాడీ చెల్లెలు.

ఎంతో మంచిది. నేనంటే ఎంతో ఇష్టం.

ఇంత బారు జడతో, పెద్ద కళ్ళతో అచ్చు బాపు

బొమ్మలా వుంటుందని మమ్మీ అంటుంది.

పద్మక్క వొళ్ళోనే పెరిగాను నేను.

డాడీ మమ్మీ శారదనీ బాబిగాణ్ణీ ముద్దు చేస్తే నాకు కోపం వస్తుంది. ఎంతసేపూ వాళ్ళేనా ఏం? ఎప్పుడూ పద్మక్క నన్ను ఎత్తుకుని ముద్దు చేస్తుంది. స్నానం చేయించి అన్నం పెడుతుంది. పాలు తాగిస్తుంది.

పగలంతా కాలేజీలో చదువుకుంటుంది పద్మక్క. సాయంత్రం రాగానే నన్నెత్తుకుని వొళ్ళో కూచోపెట్టుకుని తన క్లాసు పుస్తకాలు చదువుకుంటుంది నన్ను నిమురుతూ. నేనిలా కళ్ళు మూసుకుని పడుకుంటాను.

నేనంటే ఎంతిష్టమో పద్మక్కకి.

అలాంటి పద్మక్కకి పెళ్ళంట.

పెళ్ళిచూపులకి వస్తున్నారంట.

ఇల్లంతా హడావిడిగా వుంది. పద్మక్క ఎందుకో దిగులుగా వుంది. నేను దగ్గరకెళ్ళాను. కాసేపు నా తల దువ్వి ఆలోచనలో పడిపోయింది.

ఏమీ తోచక అలా గేటు దగ్గరకెళ్ళాను. బ్లాకీ కనిపించింది. అది ఎటో పోతూ నన్ను చూసి ఆగి గేటు దగ్గరకొచ్చింది. ఇద్దరం కబుర్లు చెప్పకున్నాం.

బ్లాకీకి ఇల్లు లేదు. మమ్మీ డాడీ లేరు. వీధుల్లోనే పెరిగింది. ఎన్నో ఫైట్స్ చేసి దెబ్బలు తిని రాటుతేలి పోయింది. ఎప్పుడూ వూరంతా తిరుగుతూ ఏవేవో తింటూ బతుకుతుంది. రోజుకో కొత్త హోటల్ దగ్గర భోం చేస్తుందట. ఈ సిటీలో వున్న హోటళ్ళన్నీ తెలుసు బ్లాకీకి. ఒకే ఒక ఇబ్బందట.

బిచ్చగాళ్ళూ...ఇతర కుక్కలూ... అందరితో కొట్లాడితేనే భోజనం దొరుకుతుందట.

బ్లాకీ కథలు వింటే సినీమా హీరోలు గుర్తుకొస్తారు.

మునిసిపాలిటీ కుక్కల స్క్వాడ్ వాళ్ళు బ్లాకీ పాలిట విలన్స్. ఎలాగో తప్పించుకుని తిరుగుతూ బతుకుతోంది పాపం.

బ్లాకీ అంటే మా కోలనీ కుక్కలకి హీరో వర్షిప్... మరియు హడల్!

మా కోలనీలోనూ, మా వీధిలోనూ చాలా కుక్కలున్నాయి.

వీధి చివర లాయర్‌గారింట్లో వుందో డాషండ్. ఇంత బారున వుంటుంది. మనమేం చెప్పినా వొప్పకోదు. లా చెపుతుంది. ప్రతిదీ 'ఇల్లీగల్' అంటుంది. కేసు పెడతానంటుంది.

ప్రక్క వీధి కంట్రాక్టర్ ఇంట్లో వుందో గ్రేట్ డేన్. ఎద్దంత వుంటుంది.

ఇంకా పొమరేనియన్స్, లాబ్రడార్స్, లాసా అప్సో కారవాన్ డాగ్స్... పెద్ద పెద్ద అల్సేషియన్స్...ఓ మూడూ... వొకటో రెండో డాబర్‌మన్‌లూ వున్నాయి.

ఓసారి అల్సేషియన్... దీని పేరు డానీ... మరో సారి గ్రేట్ డేన్.... దీని పేరు గబ్బార్ సింగ్...బ్లాకీతో ఫైట్ చేసి ఓడిపోయి పారిపోయాయి. వాటిని వాళ్ళ డాడీలూ, ఏడుస్తూ మమ్మీలూ కార్లలో డాక్టర్ల దగ్గరకి తీసుకుపోయారు. ఇండీషన్లూ, మందులూ, కట్లూ... ఇవి మామూలే!

పాపం బ్లాకీకి బాగా దెబ్బలు తగిలాయి. కాని నవ్వేసి ఇలా వెళ్ళిపోయింది కుంటుకుంటూ పాపం!

అప్పుడప్పుడూ నేనూ పద్మక్కా పార్క్‌కి నడిచి వెళతాము. దారిలో ఏ కుక్కా నా మీద పడకుండా కట్టుదిట్టం చేసింది బ్లాకీ. అందుకే అది నా బెస్ట్ ఫ్రెండ్.

పార్క్‌కి వెళ్ళి కూర్చుంటే అప్పుడు పద్మక్క బోయ్ ఫ్రెండ్ వస్తాడు. అతను ఏమీ మాట్లాడను. ఇలా గుడ్లప్పగించి పద్మక్కని చూస్తూ కూచుంటాడు. మెల్లగా, తలొంచుకుని పద్మక్కే మాట్లాడుతుంది. ఆ మాటలు నాకు అర్థం కావు.

ఇంతలో పద్మక్క పిలుస్తుంది 'రాజా' అని.

ఇద్దరం కలిసి ఇంటికి వెళ్ళిపోతాం. పద్మక్క బోయ్‌ఫ్రెండ్ మా వేపుకి చూస్తూ వుండిపోతాడు.

పద్మక్క కాలేజీలో యమ్మే చదువుతోంది. చదువు అయిపోయాక పెద్ద ఉద్యోగం చేసి బోలెడు రూపాయిలు సంపాదిస్తుందట!

ముసలమ్మ చదువు మానెయ్యమని గోల.

"పెద్ద చదువులయినకొద్దీ పెద్ద కట్నాలవుతాయి. ఆడపిల్లలకి యమ్మేలు గిమ్మేలు ఎందుకు?" అని గింజుకుంటుంది.

ఆవిడ మాటల్ని ఎవరూ పట్టించుకోరు. అందుకే ఆవిడకి కోపం. ఆ కోపమంతా నా మీద చూపిస్తుంది. తేరగా దొరికాను. ఏం చేయాలి?

సాయంత్రమే పెళ్ళిచూపులు. మమ్మీ ఇల్లంతా కడిగింది. కొత్త కర్టెన్లు అవి పెట్టి డ్రాయింగ్ రూమ్

## మానై పుట్టినా....

మామిడి చెట్టూ!
గడప దాటక స్వేదజలం ధారగట్ట
ఇంటిని దిద్దేదీ ఇల్లాలవే నిర్ణయంగలవారి
ఇంటి పెరటిలో వేళ్ళూనావు.
గుండెను పిండే ఆలోచనల మౌనికను నేనూ
మౌనాన్ని కెవ్వుమనిపించే శబ్దరావంగల నీవూ
ఇక్కడ నేస్తులం
నీ వేసిన చిగురాకులను చూస్తుంటే
గోరింటాకెట్టిన నా చేతిని ముద్దాడుతూ
మందారంలా పండింది మంచి మొగుడొస్తాడన్న
అక్క మాటలూ
నీ కొన కొమ్మల పసరు మొగ్గలు చూస్తుంటే
ఆడే నన్నుచూస్తూ మొగపిల్లాడిలా గెంతకన్న
నాన్న మాటలు వింటూనే నాతోఆడిన జడకు
చ్చులూ
నీ విరిసిన మధుమాసపు విరుల చూస్తుంటే
పెండ్లి చూపుల నాడు నన్నలంకరిస్తూ
మా ఇల్లు విరిసిన మురిపాల నవ్వులూ
వెన్నెల మేసిన నీమేని చల్లగాలి నన్నుతాకుతుంటే
అత్తింటికి పంపుతూ నన్నత్తుకున్న అమ్మ మృదు
స్పర్శలూ
స్మృతుల తుమ్మెదలై రవళిస్తున్నాయి.

* * *

రాళ్ళు రువ్వారని కళ్ళెర్రజేయక
రాల్చిన నీ అద్భుత ఫలాల ఔదార్యం చూస్తుంటే
రక్తమోడేటట్లు కొట్టిన భర్తకు
మృష్టాన్నం వడ్డించే అత్తమ్మ చేతులూ,
మార్తాండుని వేడి భరిస్తూ
హరిత పత్రాల నీడనిచ్చే నీ కారుణ్యం చూస్తుంటే
ప్రాణికి గాలి పంటకు వర్షం
ప్రతి ఫలాపేక్ష లేకుండా యిచ్చే నీ త్యాగం
చూస్తుంటే
మల మూత్రాలని చీదరించక నిద్రా-అలసటా
చూడక
మారాంచేసే పిల్లాడిని అనురాగంతో
సాకే
ఆడపడుచుల అమ్మతనం తలపిస్తూ ఆలోచనల
రేపుతున్నాయి
"నిధి నిర్వహణలో మహిళా-మాను ఒకటే
కదా?"
అనుకున్నాను.
చదువుకున్న అతగాడిని చనువుతో అడిగాను
శివమెత్తినట్టులేచి
"మానుది లోకావసరం, ఆడదానిది ఇంటికి పరి
మితమన్నాడు.
"ఆడదానిగా పుట్టక మానుగాపుట్టి
లోకానికి ఉపకరించినా బాగుండేదన్నాను" ఆక్రో
శంతో
అనుకునే హక్కూ, ఆలోచించే హక్కూ ఆడదా
నికి లేదని
అరిచినట్లుగా అన్నాడు
ఆలోచించే స్వేచ్ఛను పంతరించుకుని
నిన్ను చూస్తూ అనుకుంటున్నాను.
ఆకాశాన్నంట చూసే నీ కొమ్మల భవనంలోని
స్వేచ్ఛా విహంగంలా గొంతిప్పి
నాజాతి మేల్కొనే గీతం పాడాలని."

—కొండపల్లి కోటేశ్వరమ్మ

(స్త్రీకి మనసుందని చెప్పిన చలంగారికి)

అంతా సర్దింది. గాజు వేసుల్లో పూలు పెట్టి సాంబ్రాణి కడ్డీలు వెలిగించింది. ఇల్లంతా మంచి వాసన!

ఇక శారదకీ, బాబిగాడికీ, నాకు స్నానాలు చేయించింది. ఒళ్ళంతా వాసన పౌడర్ చల్లింది.

"ఘుమ ఘుమలాడుతున్నావురా రాజా" అంది పద్మక్క నన్ను ముద్దు పెట్టుకుని. మెడలో కొత్త పటకా పెట్టింది. దానికో బుల్లిగంట వుంది. దాని ఖరీదెంతో తెలుసా? పన్నెండ్రూపాయిలంట!

ఇక వంటింట్లో ఏమిటేమిటో వాసనలు. అవన్నీ వచ్చే పెళ్ళివాళ్ళ కోసం. ఇవి మనకి పెట్టరు. మామూలే.

డాడీ మార్కెట్‌కి వెళ్ళి పళ్ళు తెచ్చారు.

మమ్మీ పద్మక్కకి ముస్తాబు చేసింది. కొత్త పట్టుచీర, నగలు పెట్టుకుని గదిలో కూచుంది. ఎంతందంగా వుందో! దిగులుగా చూస్తోంది పాపం!

మమ్మీ వంటింట్లో వుంది.

ముసలమ్మ కాలుగాలిన పిల్లిలా ఇంట్లో తిరుగు తోంది కేకలేస్తూ.

అప్పుడు పద్మక్క నన్నెత్తుకుని

"ఒరేయ్ రాజా! నాకోపని చేసిపెడతావా?" అని అడిగింది.

పద్మక్క ముఖానికి ముద్దు పెట్టి తోకాడించాను.

ఆమె కళ్ళల్లో నీళ్ళున్నాయి. నాకూ ఏడుపొచ్చింది. కిందకి దింపి గబగబా ఏదో రాసి ఆ కవర్ నాకిచ్చింది. దాన్ని నేను నోట్లో కరిచి పట్టుకున్నాను.

"రాజా నువ్వు పార్క్‌కి వెళ్ళి అక్కడికి వస్తారే ఆయనకి ఈ ఉత్తరం ఇవ్వాలి. ఇస్తావా?"

అదేమంత ఘనకార్యం?

ఇంతలో కారొచ్చింది. పెళ్ళివారొచ్చేశారు. ఇల్లంతా హడావిడి.

ముసలమ్మ కూడా మంచి పట్టుచీర కట్టేసింది. నగలు పెట్టేసింది. ఎప్పుడూ నవ్వనిది ముఖంనిండా ఇంత నవ్వు పులిమేసింది.

"రాండి... రాండి అన్నయ్యగారూ. కూచోండి వదినగారూ... కూచో బాబూ" అంటూ తెగ మర్యాద చేసింది.

అంత గయ్యాళిదని ఎవరూ నమ్మరు. బలే యాక్ట్ చేస్తుందిరోయ్ ముసల్ది అనుకున్నాను.

పెళ్ళికొడుకు సన్నగా, పొడుగ్గా వున్నాడు. ఎండు నక్కకి నల్లకోటేసినట్లుగా వున్నాడు. వాళ్ళమ్మ కాబోలు వున్న నగలన్నీ పెట్టేసుకొచ్చింది. ఒంట్లో ఎక్కడా ఖాళీ లేదు. మెడ తిరగనన్ని నగలు! ఇంత లావుంది. ఆమె మొగుడు సన్నగా వున్నాడు. పంచెకట్టుకుని భయం భయంగా చూస్తున్నాడు. ముగ్గురూ కార్టూన్లలా వున్నారు.

ఆ పెళ్ళికొడుక్కీ, పద్మక్కకీ పెళ్ళి అంటే నాకు చచ్చేంత నవ్వొచ్చింది.

టప్పున కవర్ నోట్లోంచి జారి కింద పడింది.

అప్పుడు గుర్తుకొచ్చింది, పద్మక్క నాకు చెప్పిన పని.

ఎంత ముఖ్యమైనది కాపోతే నాకు చెబుతుంది? వెంటనే కవర్ నోట పట్టుకుని బయటకొచ్చాను.

చిన్న పరుగుతో పార్క్ వేపుకి పోతుంటే దార్లో కౌన్సిలరుగారి కుక్క ఎదురొచ్చింది.

దానికి మేమంతా పెట్టిన పేరు 'డర్టీ'

మురిగ్గా వుంటుంది. ఎప్పుడూ స్నానం చెయ్యదో ఏమిటో. చూట్టానికి చాలా వికారంగా వుంటుంది.

చెవి ముక్క తెగిపోయి వుంది. సగం పైగా తోక కట్ అయిపోయింది దానికి.

చిన్న చిన్న కుక్కపిల్లల్ని ఏడిపించటం దానికి మహా సరదా.

తనో పెద్ద గూండావని దాని నమ్మకం.

అన్ని ఫైట్స్‌లోనూ చచ్చే దెబ్బలు తింటుంది. అయినా దానికి బుద్ధి రాదు.

"ఏంరా ఎక్కడికి? ఏంటా జోరు?" అంది. గుర్రుగా చూస్తూ... పళ్ళికిలిస్తూ...

నేను మాట్లాడలేదు.

ఇప్పుడు వీడితో ఫైట్ పెట్టుకుంటే పద్మక్క పని ఆగిపోతుంది. లేటయిపోతుంది.

"మాట్లాడవేంరా పిరికి నాయాలా?" అంది డర్టీ.

కవర్ కింద పెట్టి –

"ఇప్పుడు నేను ఓ ముఖ్యమైన పని మీద వెళు తున్నా. నన్ను అడ్డగించకు" అన్నాను.

"ఏంట్రోయ్ అంత ముఖ్యమైన పని? ఒళ్ళు కొవ్వెక్కిన జవాబూ నువ్వూను. తోలు వలిచేస్తాను తెలుసా?"

"నీ ముఖం అద్దంలో చూసుకున్నావా డర్టీ? నాతో పెట్టుకోకురోయ్. ఈ మధ్యనే నేను కరాటే నేర్చుకున్నానురా. చంపేస్తాను రాస్కెల్. రెండు కిక్కులిచ్చానంటే కాళ్ళు విరుగుతాయ్ జాగ్రత్త!" అన్నాను.

అంతా ఉత్తిదే. కరాటే లేదు గిరాటే లేదు.

నేనూ డాడీ జాకీ చాన్, బ్రూస్‌లీ సినిమాలు విసిఆర్ పెట్టుకుని చూసినప్పుడు ఆ ఫైట్స్ చూశాను నేను.

"అలాగేం?... అంత హీరోవయిపోయావన్న మాట? సరేగానీ... ఇంకా ఏమి నేర్చావురా మనిషి కొడకా?"

ఈ డర్టీ వెధవకి ఛండాలపు బూతులన్నీ వచ్చు. అంత తిట్టు తిట్టేసరికి నాకు కోపం వచ్చింది.

ఇక వీడి సంగతి చూసి వెళదామని రెడీ అవుతున్నాను.

'ఆగు' అన్నారెవరో

నేను వెనక్కి తిరిగి చూస్తే బ్లాకీ వుంది.

"ఏమిట్రా రాజా గొడవా?"

"నేను పని మీద పోతుంటే వీడు అడ్డంపడి నన్ను తిడుతున్నాడు బ్లాకీ. ఫైట్ చేయమంటు న్నాడు" అని చెప్పాను.

"అలాగా! రాజా నీ దారిన నీవు పో వీడి సంగతి నేను చూసుకుంటాను".

బ్రతుకుజీవుడా అనుకున్నాను.

నేను కవర్ దొరకబుచ్చుకుని పార్క్ వేపుకి పరుగెత్తాను.


వెనక పెద్ద యుద్ధం జరుగుతోంది.

పార్క్‌లో గులాబీలున్నచోట గడ్డి మీద కూర్చుని వున్నాడు పద్మక్క బోయ్ ఫ్రెండ్. అటూ ఇటూ దిక్కులు చూస్తున్నాడు దిగాలుగా. నేను వెళ్ళి కవర్ ఇవ్వగానే కృతజ్ఞతతో నా తలను నిమిరాడు. ఉత్తరాన్ని గబగబా చదివాడు. వెంటనే లేచి

"పద రాజా" అన్నాడు.

బయల్దేరాం. దాదాపు పరుగులాంటి నడకతో

వీధి చివర భలే ఫైట్ చివరి స్టేజిలో వుంది. డర్టీ అలవాటు ప్రకారం చావుదెబ్బలు తిన్నట్టుంది. ఇంతలో డర్టీ వాళ్ళ మమ్మీ, డాడీ, వాళ్ళ నౌకర్లూ



రాళ్ళేసి కొడుతూ బ్లాకీ వెంట పడ్డారు. ఫైట్ మానేసి అది పరుగుచ్చుకుంది.

డర్టీ నానాబూతులూ తిడుతోంది కుక్క భాషలో.

ఇంకా నయం. వాడి మాటలకి అర్థాలు తెలిస్తే వాళ్ళ మమ్మీవాళ్ళు వాణ్ణి బాగా తన్ని తగిలేస్తారు.

అయినా వాడి గోల మనకెందుకు అనుకుంటూ ఇంటికెళ్ళాం.

అక్కడో పేద్ద యుద్ధం జరుగుతోంది.

అందులో పెళ్ళికొడుకు తల్లీ మామ్మగారూ బాగా గొంతుకలు చించుకుంటూ అరుచుకుంటున్నారు. కెన్నెల్ క్లబ్ మీటింగ్‌లా వుంది.

"అంత డబ్బు మేం ఇచ్చుకోలేం తల్లీ" అన్నారు తాతగారు.

"మరి మమ్మల్ని ఎందుకు పిలిపించారు తండ్రీ" అంది పెళ్ళికొడుకు తల్లి వెటకారంగా.

"ఇంత ఆశపోతు మనుషులుంటారని వూహించలేదులెండి" అంది ముసలమ్మ.

"ఊహించటమెందుకూ ఎదురుగా కనబడుతుంటేనూ" అంది పెళ్ళికొడుకు తల్లి. పెళ్ళికొడుకు చూరుకేసి చూస్తున్నాడు.

"మీ కట్నాలూ, లాంఛనాలూ, మీ గొంతెమ్మ కోరికలూ తీరిస్తే ఇల్లూ వాకిలీ అమ్ముకుని చిప్ప చ్చుకు బయల్దేరాలి మేవందరం"

"అన్నీ వుంచేసుకుంటే మంచిది. ఏమండోయ్ ఇలాంటి సంబంధం తెచ్చినందుకు ఇంటికి పదండి మీ పని చెబుతాను."

ఆమె భర్త భయంతో బిగుసుకుపోయాడు. మాట పెగలటం లేదు.

"మీ పిల్లని మీరే వుంచుకోండి. పదవేమిట్రా... లేవండీ"

"మా పిల్ల విషయంలో మీ సలహాలేమీ మాకవసరం లేదు"

"మేమూ ఇవ్వటం లేదు సలహాలు. ఇంకా లేవరేం?" అని ఉరిమింది.

మొగుడూ, కొడుకూ లేచి నిలబడ్డారు.

పద్మక్క మమ్మీ భుజం మీద ఏడుస్తోంది. నేను భౌయ్యిమన్నాను. మమ్మీ 'రాజా! ఊరుకో' మంది.

పెళ్ళికొడుకు తల్లి

"ఈ కుక్క మనల్ని కరిచేస్తుందేమోరా బాబూ. పెళ్ళిచూపులకి పిలిచి కుక్కలతో కరిపించి పంపుతారన్నమాట!" అని గావుకేకలెట్టింది.

డాడీ సర్దిచెప్పాడు నన్ను పట్టుకుని

"అదేం చేయదండి" నేను ఆపకుండా మొరుగుతూనే వున్నాను. "ఊరుకోరా రాజా"

"పదండి... పదండి..." అనుకుంటూ ఉరుకులు పరుగులతో బయటికి పారిపోయారు పెళ్ళిచూపుల వాళ్ళు.

ఇంకాసేపట్లో కారు స్టార్టయింది.



"తేక తేక ఎలాంటి సంబంధం తెచ్చావురా" అంది డాడీతో నానమ్మ నిష్టూరంగా.

"నచ్చకపోతే చెప్పి వూరుకోవచ్చు గదమ్మా? గొడవెందుకు?"

"అయితే నేను గొడవ చేశానంటావట్రా? ఏమండీ వింటున్నారా?"

తాతగారు అర్జంటుగా కర్రుచ్చుకుని వాక్‌కి బయల్దేరబోయారు.

అప్పుడు పద్మక్క బోయ్‌ఫ్రెండ్ నోరు విప్పాడు.


"నేను పద్మని పెళ్ళిచేసుకుంటానండి"

అందరూ నోరు వెళ్ళబెట్టారు. పద్మక్క ముఖంలో ఆనందం.

"ఎవరండీ మీరు?" డాడీ అడిగారు.

"నా పేరు జయశేఖర్. నేను కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాను. నేనూ పద్మా ప్రేమించుకున్నాం. పద్మ చదువు పూర్తయ్యాక పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాం – మీకెవరికీ అభ్యంతరం లేకపోతే."

అందరూ అతడి వంకకే కన్నార్పకుండా చూస్తున్నారు. తాతగారు కళ్ళజోడు తుడిచి మరీ చూశారు.



మమ్మీ పద్మక్కని ముందుకు తోసింది

"చెప్పు పద్మా. నీ మనసులో ఏముందో" అంది.

పద్మక్క చెంపల మీద కన్నీటి చారికలున్నాయి.

"ఏమే పద్మా! ఇతడు చెప్పింది నిజమేనా?" ముసలమ్మ అడిగింది.

"చెప్పమ్మా పద్మా! భయం లేదు" అన్నారు డాడీ. "నీ కిష్టమేనా?"

వొంచిన తల వూపింది పద్మక్క అవునని.

"పద లోపలికి" అని మమ్మీనీ, పద్మక్కనీ లోపలికి తీసుకుపోయింది నానమ్మ.

డాడీ, తాతగారు పద్మక్క బోయ్‌ఫ్రెండ్ అందరూ సోఫాల మీద కూర్చున్నారు.

ఏవో మాట్లాడుకున్నారు.

ఆ తర్వాత పద్మక్క నన్ను కౌగలించుకుని గట్టిగా ముద్దు పెట్టుకుంది. పెళ్ళి ముహూర్తం పెట్టేశారట.

"ఈ దొంగ వెధవ అప్పుడప్పుడూ మంచి పనులు గూడా చేస్తాడన్నమాట?"

అందుకే గదా నాకు కోపం!

మరో రెణ్ణెల్ల తర్వాత వేసం కాలంలో పద్మక్కకి పెళ్ళి చేశారు. బావగారు పద్మక్కని తీసుకుని వాళ్ళింటికి వెళ్ళిపోయారు. మొదట్లో నాకేమీ తోచేది కాదు.

ఆ తర్వాత నాకూ పెళ్ళి చేశారు. డాడీ, మమ్మీ కూడబలుక్కుని ఓ రోజున ఊరి బయట వున్న కెన్నెల్‌కి వెళ్ళి లిల్లీని పట్టుకొచ్చారు.

లిల్లీ అందంగా వుంటుంది.

లిల్లీకి నడ్డి మీద అందమైన మచ్చ వుంది.

నేనూ ప్రేమలో పడిపోయాను.

మాకు మూడు పిల్లలు వుట్టాయి.

ఒకదాని పేరు దొంగ. కంటి మీద మచ్చ వుండి క్యూట్‌గా దొంగలా వుంటుంది. దొంగని మమ్మీ తమ్ముడు తీసుకువెళ్ళాడు.

రెండోదాని పేరు రాత్రి. దీనిని డాడీ ఫ్రెండ్ తీసుకున్నాడు.

మూడోదాని పేరు రౌడీ.

ఈ పేర్లన్నీ రికార్డుల రంగారావుగారు పెట్టారు. ఇంగ్లీషు పేర్లు కుక్కలకి పెట్టటమంటే ఆయనకి ఇష్టంలేదట. చక్కగా తెలుగు పేర్లు పెట్టాలని ఆయన వాదం.

రౌడీని పద్మక్క తీసికెళ్ళింది.

దీపావళికి మేం అంతా కలిసి పండగ చేసుకుంటాం. టపాకాయలు కాలుస్తే నేనూ, లిల్లీ, రౌడీ... అందరం మొరుగుతూ గోల చేస్తాం. ముసలమ్మ కసురుతుంది. మేం పట్టించుకోం.

హాయిగా వుంటాం మేమందరం.

మీరూ హాయిగా వుండండి.

హేపీ దీపావళి!

భౌ... భౌ... భౌ... భౌ....